# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

బుధవారం 8 నవంబర్ 2023 | KARIMNAGAR | పేజీలు : 16
WEDNESDAY, NOVEMBER 8, 2023 | | PAGES


# భూకబ్జాదారుడికి కాంగ్రెస్ టికెట్

- కాంగ్రెస్ అభ్యర్థి పెద్ద దొంగ
- బీజేపీ, కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- అభివృద్ధి చేసే వారికి ఓటు వేయండి
- కరీంనగర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా
- బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ ఎన్నికలప్పుడే కనిపిస్తాడు
- బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్

.. 3లో



కరీంనగర్: మంత్రి గంగుల కమలాకర్‌ను గజమాలతో సత్కరిస్తున్న కార్పొరేటర్ గంట కల్యాణి

భూకబ్జాదారుడికి కాంగ్రెస్ పార్టీ టికెట్ అమ్ముకున్నదని, అతను ఓ పెద్ద దొంగ అని బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఉదయం కరీంనగర్ రూరల్ మండలంలోని మొగ్దుంపూర్, మందులపల్లిలో ప్రచారం చేశారు. మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు, నాయీ బ్రాహ్మణ, వడ్డెర సంఘం ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్నారు. సాయంత్రం నగరంలోని 22, 24, 40 డివిజన్లలో విస్తృత ప్రచారం సాగించారు. **- కార్పొరేషన్/ కరీంనగర్‌రూరల్, నవంబర్ 7**





మంథని ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు, అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

## గ్రామాల్లో చర్చ పెట్టండి

# ఆలోచించి ఓటు వేయండి



- రాయి ఏదో.. రత్నం ఏదో గుర్తించండి
- నిజమేదో.. అబద్ధమేదో తెలుసుకోండి
- అభ్యర్థి గుణగణాలనే కాదు, ఆ పార్టీని చూడండి
- ఇప్పటి వరకు ప్రజలకు ఏం చేసిందో గమనించండి
- అడుగకుండానే అన్నీ చేస్తున్నం
- బీసీ బిడ్డగా పుట్ట మధూకర్‌ను బీసీలంతా దీవించండి
- దాసరి మనోహర్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించండి
- అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తం
- మంథనికి ప్రత్యేక నిధుల కింద వేయ్యి కోట్లు కేటాయిస్తం
- పెద్దపల్లిలో అడిగినవన్నీ చేస్తం
- ప్రజా ఆశీర్వాద సభలో అధినేత కేసీఆర్ విజ్ఞప్తి
- పుట్ట, దాసరిపై ప్రశంసల జల్లు .. 15లో

'ఓటు వజ్రాయుధం. మీ తలరాతను మారుస్తది. భవిష్యత్‌ను నిర్ణయిస్తది. అందుకే ఆషామాషీగా ఓటు వేయద్దు. విచక్షణతో ఆలోచించి, రాయి ఏదో.. రత్నం ఏదో తెలుసుకొని ఓటేయాలి. నేను మీకు చెప్పేది ఒక్కటే. ఎలక్షన్లు వస్తయి.. పోతయి. ఎవరో ఒకరు పోటీలో ఉంటరు. మంథనిలో బీఆర్ఎస్ నుంచి పుట్ట మధూకర్, పెద్దపల్లిలో దాసరి మనోహర్‌రెడ్డి ఉన్నరు. ఇతర పార్టీల నుంచి ఎల్లయ్యనో.. పుల్లయ్యనో ఉంటరు. ఎవరో ఒకరు గెలుస్తరు. ప్రభుత్వం ఏర్పడుతది. అది ముఖ్యం కాదు. పోటీలో ఉన్న వ్యక్తి గుణగణాలు చూడాలి. తర్వాత వాళ్ల వెనుక ఉన్న ఆ పార్టీ చరిత్ర తెలుసుకోవాలి. ఇంతకుముందు ప్రజలకు మేలు జరిగే పనులు ఏమైనా చేసిందా..? రైతులు, వివిధ సబ్బండవర్గాల అభ్యున్నతికి పాటుపడిందా..? ఆలోచించాలి. మీ ఊళ్లో, బస్తీలో చర్చ జరగాలి. అప్పుడే ప్రజలు గెలవడం స్టార్ట్ అయితది' అని బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ప్రజలకు దిశానిర్దేశం చేశారు. మంథని, పెద్దపల్లిలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై మాట్లాడారు. ఆయాచోట్ల అశేషంగా హాజరైన జనవాహినిని ఉద్దేశించి, సుదీర్ఘంగా ప్రసంగించారు. ఓవైపు ఓటు హక్కు విలువను తెలియజేస్తూనే.. మరోవైపు ఆగమై ఓటు వస్తే జరిగే పరిణామాలను వివరించారు. కాంగ్రెస్ నాయకులు 24గంటల కరెంట్, రైతుబంధు, ధరణి వద్దంటున్నారని, అవి కావాలో.. వద్దో.. మీరే ఆలోచించాలని సూచించారు. నేను ఇక్కడ చెప్పే ముచ్చట్లపై మీరు గ్రామాల్లోకి వెళ్లి చర్చ పెట్టాలని, నిజమేదో అబద్ధమేదో తెలుసుకోవాలని సూచించారు. మంథనిలో పుట్ట మధును గెలిపిస్తే వెయ్యి కోట్లతో అభివృద్ధి చేస్తానని, పెద్దపల్లిలో దాసరి మనోహర్‌రెడిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తే ప్రభుత్వం వచ్చిన నెలరోజుల్లోనే అడిగిన వన్నీ చేస్తానని హామీ ఇచ్చారు.

**- కరీంనగర్, నవంబర్7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) / పెద్దపల్లి (నమస్తే తెలంగాణ)**

# గ్యారెంటీలు నమ్మి ఆగం కావొద్దు

- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

.. 16లో



తిమ్మాపూర్ రూరల్ : నల్లగొండలో వృద్ధులను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

# కరీంనగర్ కాంగ్రెస్‌లో కలకలం



.. 2లో

కరీంనగర్: పద్మనగర్‌లోని కాంగ్రెస్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



## పురమల్లకు టికెట్ కేటాయింపుతో భగ్గుమన్న విభేదాలు

- డీసీసీ ఆఫీసు ఎదుట అసలైన కార్యకర్తల ధర్నా
- పార్టీ తమను ఎందుకు గుర్తించ లేదని ప్రశ్నల వర్షం
- అభ్యర్థి వచ్చి బుజ్జగించినా వినని నాయకులు
- అసలైన పార్టీ శ్రేణులు లేకుండానే అభ్యర్థి ప్రచారం

టికెట్ల కేటాయింపులపై కాంగ్రెస్ పార్టీలో రగుతులున్న విభేదాలు కరీంనగర్ జిల్లాకు చేరాయి. బొమ్మకల్ సర్పంచ్ పురమల్ల శ్రీనివాస్‌కు కరీంనగర్ అసెంబ్లీ టికెట్ కేటాయించడంతో అసలైన కార్యకర్తలు భగ్గుమన్నారు. కష్ట కాలంలో ఉన్నపుడు పార్టీని కాపాడుకుని, గుర్తింపు తెచ్చిన వారిని విస్మరించి ఎన్నికల సమయానికి వేరే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తికి టికెట్ ఎలా కేటాయిస్తారని ప్రశ్నల వర్షం కురిపించారు. మొదటి నుంచి పార్టీని అంటిపెట్టుకుని ఉన్న సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డిని కాదని పురమల్లకు టికెట్ ఇవ్వడాన్ని నిరసిస్తూ మంగళవారం కరీంనగర్‌లోని డీసీసీ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. తాము చేసిన తప్పేమిటో కాంగ్రెస్ అధిష్టానం చెప్పాలని నినదించారు. అభ్యర్థి వచ్చి బుజ్జగించే ప్రయత్నం చేసినా నరేందర్‌రెడ్డి వర్గీలు వినకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో అసలైన పార్టీ శ్రేణులు లేకుండానే కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం సాగించారు. **- కరీంనగర్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ)**

# సీఎం కేసీఆర్‌తోనే దివ్యాంగుల సంక్షేమం

- గతంలో పట్టించుకోని కాంగ్రెస్ పాలకులు
- స్వరాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు
- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ .. 16లో

# కేసీఆరే మూడోసారి ముఖ్యమంత్రి

.. 16లో

- బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం
- మండలి విప్, హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి